జగనన్నను మరోసారి ఆశీర్వదించండి

అమరాపురం: 'అన్ని వర్గాలకు ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి సమన్యాయం చేస్తున్నారు. మరోసారి ఆయన్ను ఆశీర్వదించండి' అని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ త్రిలోక్‌నాథ్ , ఎంపీపీ ఈరన్న కోరారు. బుధవారం మండలంలోని హేమావతి గ్రామ సచివాలయం 1 వద్ద వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యులు స్వారక్క, కుంచిటి వక్కలిగ రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్ గగన, సర్పంచ్ తిప్పేస్వామి, జేసీఎస్ ఇన్‌చార్జ్ శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కొడిగెనహళ్లిలో...

పరిగి: మండలంలోని కొడిగెనహళ్లి పంచాయతీ పరిధిలో బుధవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమాలు కొనసాగాలంటే మరోసారి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ముఖ్యమంత్రిగా అవకాశం ఇవ్వాలని నాయకులు కోరారు. కార్యక్రమంలో వైస్ సర్పంచ్ సాకమ్మ, ఎంపీటీసీలు చిక్కన్న, మారుతీరెడ్డి, జెడ్పీటీసీ శ్రీరామప్ప, ఈఓఆర్డీ శ్రీధర్, జేసీఎస్ మండల కన్వీనర్ గంగాధర్ రెడి తదితరులు పాల్గొన్నారు.

కలిపిలో...

రొద్దం: మండల పరిధిలోని కలిపి గ్రామ సచివాలయం వద్ద బుధవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. జేసీఎస్ కన్వీనర్ ఆర్‌పి రవిశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమ పథకాలు కొనసాగాలంటే మళ్లీ సీఎం జగన్ అవసరమన్నారు. కార్యక్రమంలో ఈఓఆర్డీ కేశవరెడ్డి, ఎంపీటీసీ వనజ, సర్పంచ్ కదిరమ్మ, నారాయకులు నరేంద్ర, శివరాజ్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ ఫలాలు

రొళ్ల: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ద్వారా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నట్లు జెడ్పీటీసీ సభ్యుడు అనంతరాజు పేర్కొన్నారు. బుధవారం మండల పరిధిలోని హులికుంట సచివాలయం ఆవరణలో ఈఓఆర్డీ క్రిష్టప్ప అధ్యక్షతన 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ నరసింహారెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్ నాగేంద్ర, సర్పంచ్ కరియమ్మ, నాయకులు ముద్దారెడ్డి, యర్రగుంటప్ప, రవికుమార్, దొడ్డయ్య తదితరులు పాల్గొన్నారు.

మునిమడుగులో...

పెనుకొండ రూరల్: అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు అందించిన ఘనత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానికే దక్కుతుందని మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు శ్రీనివాసులు పేర్కొన్నారు. బుధవారం మండలంలోని మునిమడుగులో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ అశ్వర్థనారాయణ, వైస్ ఎంపీపీ చంద్రకళ, సింగిల్ విండో అధ్యక్షుడు ప్రకాష్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ నాగభూషణ బాబు, సచివాలయాల కన్వీనర్ శ్యామునాయక్, వెంకటరాముడు, డీలర్ సత్యనారాయణ, దివాకర్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పేదల అభ్యున్నతే జగనన్న లక్ష్యం

గోరంట్ల: పేదల అభ్యున్నతే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని, పేదలు మరింత అభివృద్ధి సాధించాలంటే మరోసారి జగన్‌ను ముఖ్యమంత్రిని చేసుకోవాలని ఎంపీపీ ప్రమీల పేర్కొన్నారు. గోరంట్ల మేజర్ పంచాయతీలోని ఐదో సచివాలయ పరిధిలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ లక్ష్మీనరసప్ప ఆధ్వర్యంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యులు పాలేజయరాంనాయక్ ,సచివాలయ మండల కన్వీనర్ నరసింహారెడ్డి, జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యుడు బాషా, తదితరులు పాల్గొన్నారు.

మధుడిలో...

అగళి: మండల పరిధిలోని మధుడి గ్రామ పంచాయతీలో రాష్ట్ర కుంచిటి వక్కలిగ కార్పొరేషన్ చైర్మన్ నళిని ఆధ్వర్యంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం చేపట్టారు. సర్పంచ్ శివకుమార్, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ స్టూడియో శ్రీనివాస్, జేసీఎస్ కన్వీనర్ మహేంద్రప్ప, శివన్న, సర్పంచులు రామకృష్ణప్ప, కృష్ణప్ప, కో ఆప్షన్ సభ్యులు నాసిర్, సింగిల్ విండో అధ్యక్షులు జయరామప్ప పాల్గొన్నారు.

కొంకల్లులో...

గుడిబండ: మండల పరిధిలోని కొంకల్లు గ్రామంలో సర్పంచ్ కవిత అధ్యక్షతన 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమాన్ని నిర్వహించారు. రాష్ట్రంలో నిరుపేదలకు న్యాయం జరగాలంటే మళ్లీ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి కావాలని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ డీఎల్ యంజారే గౌడ్ పేర్కొన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు భూతరాజు, జేసీఎస్ కన్వీనర్ శివరుమార్, సింగల్ విండో అధ్యక్షుడు చంద్ర తదితరులు పాల్గొన్నారు. మరోవైపు కరికెర గ్రామంలో వైఎస్సార్‌సీపీ నాయకుల ఆధ్వర్యంలో జోరుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు.

టీడీ పల్లిలో...

మడకశిరరూరల్: మండల పరిధిలోని టీడీపల్లిలో బుధవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం జరిగింది. గ్రామంలో గృహసారథులు, కన్వీనర్లు ఇంటింటికీ వెళ్లి ప్రజలకు సంక్షేమ పథకాలు, అభివృద్ధిని వివరిస్తూ బుక్‌లెట్‌ను అందించారు. పాల్గొన్నారు.

కంచిసముద్రంలో..

లేపాక్షి: మండలంలోని కంచిసముద్రం గ్రామ సచివాలయం ఆవరణలో బుధవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం జరిగింది. సంక్షేమ లబ్ధికి సంబంధించి డిస్‌ప్లే బోర్డును ఎంపీటీసీ సభ్యుడు ఆదినారాయణ ఆవిష్కరించారు. ఈఓఆర్డీ శివన్న, పంచాయతీ కార్యదర్శి రమేష్, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ నారాయణస్వామి, సర్పంచ్ ఆదినారాయణ, నాయకులు గోపాలప్ప, ఆనంద్, వెంకటేశ్, శ్రీనివాసరెడ్డి, చంద్రశేఖర్, లక్ష్మీనారాయణరెడ్డి, ఇర్ఫాన్, శ్యామ్ ప్రసాద్‌రెడ్డి, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.



పెనుకొండ: 'మా నమ్మకం నువ్వే జగన్' పోస్టర్లు ఆవిష్కరిస్తున్న నాయకులు



గుడిబండ: వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



లేపాక్షి: డిస్‌ప్లే బోర్డు ఆవిష్కరిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

జగనన్నతోనే సుపరిపాలన

- వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త దీపిక

హిందూపురం టౌన్: 'ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఉంటేనే సుపరిపాలన సాధ్యం. నిరుపేదలందరికీ సంక్షేమ ఫలాలు అందుతాయి' అని వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సమన్వయకర్త టీఎన్ దీపిక అన్నారు. బుధవారం స్థానిక 7వ వార్డు, 29వ వార్డులో కౌన్సిలర్లు నాసిర బాను, రోషన్ అలీల అధ్యక్షతన వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డు పరిధిలో వైఎస్సార్‌సీపీ జెండాను ఎగురవేసి, వార్డులో అభివృద్ధికి, సంక్షేమ పథకాలకు అందించిన నిధుల వివరాలతో కూడిన బోర్డును ఆవిష్కరించారు. అనంతరం టీఎన్ దీపిక మాట్లాడుతూ ముక్కడిపేట-1 సచివాలయ పరిధిలో డీబీటీ కింద రూ.7,33,46,832, నాన్ డీబీటీ కింద రూ.5,75,44,816 మొత్తం రూ.13,08,91,648 ప్రజలకు లబ్ధి చేకూరిందన్నారు. ముక్కడిపేట-2 పరిధిలో మొత్తం రూ.11,38,875,26 లబ్ధి చేకూరిందన్నారు. గత టీడీపీ ప్రభుత్వానికి, వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వానికి ఉన్న తేడాను, అమలు జరిగిన సంక్షేమ పథకాలను వివరించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బలరామిరెడ్డి, ఏ బ్లాక్ అధ్యక్షుడు సీఎం సాధిక్, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర సహాయ కార్యదర్శి కొటిపి హనుమంతరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ శివశంకర్‌రెడ్డి, నౌషాద్, కౌన్సిలర్లు శివ, ఆసీఫ్, రామచంద్ర, అయూబ్, షాజియా, ముస్తాక్, మల్లికార్జున, మల్లికార్జున గౌడ్, ఇర్షాద్, గిరి, నాగేంద్రమ్మ, కోఆప్షన్ మెంబర్ రహమత్, నాయకులు మహేష్, నాగరాజు, చాంద్, కవిత, దాదు, నక్కలపల్లి శ్రీరామిరెడ్డి, మస్తాన్, భాను, భారతి తదితరులు పాల్గొన్నారు.

గోళ్లాపురంలో....

మండలంలోని గోళ్లాపురంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని సర్పంచ్ దేవరాజు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త దీపిక, వైఎస్సార్‌సీపీ నాయకురాలు మధుమతిరెడ్డి వైఎస్సార్‌సీపీ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ రాము, జేసీఎస్ కన్వీనర్ గిరి, సింగల్ విండో అధ్యక్షుడు రంగనాథ్, సర్పంచులు నంజప్ప, ఆనంద్, వైఎస్సార్‌సీపీ నాయకులు తిప్పేరుద్రయ్య, చంద్రశేఖర్, ఎంఆర్‌పీఎస్ గంగాధర్, లోకేష్‌రెడ్డి, నంజేగౌడ్, క్రిష్టప్ప, రమేష్, గోపాలప్ప, మూర్తి తదితరులు పాల్గొన్నారు.



గోళ్లాపురంలో సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త దీపిక

జగనన్నతోనే అభివృద్ధి సాధ్యం

మడకశిర: వైఎస్ జగన్ రాష్ట్రానికి మరోసారి ముఖ్యమంత్రి అయితేనే అభివృద్ధి సాధ్యమవుతుందని వైఎస్సార్‌సీపీ పట్టణ కన్వీనర్ పుట్ట కామప్ప తెలిపారు. బుధవారం మాశేరొప్పం వార్డు సచివాలయం పరిధిలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వార్డు సచివాలయం ఎదుట సంక్షేమ పథకాలకు సంబంధించిన బోర్డును డిస్‌ప్లే చేశారు. మున్సిపల్ వైస్ చైర్మన్ రామచంద్రారెడ్డి, జేసీఎస్ కన్వీనర్ విక్రమ్, కౌన్సిలర్లు బలరామ్, సిద్ధప్ప, ఎస్సీ సెల్ కార్యదర్శి మంజునాథ్, సచివాలయ కన్వీనర్లు నాగేంద్ర, రామకృష్ణప్రసాద్, అంజలి, శ్రీనివాసులు, చిన్నప్పరెడ్డి, నవీన్, హారున్ పాల్గొన్నారు.

క్లుప్తంగా

సందడిగా ఫ్రెషర్స్‌డే



డ్యాన్స్ చేస్తున్న విద్యార్థినులు

హిందూపురం టౌన్: విద్యార్థులు ప్రణాళికాబద్ధంగా చదువుకొని ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని స్థానిక ఎస్‌ఎస్‌పీఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రగతి అన్నారు. బుధవారం పట్టణంలోని ఎస్‌ఎస్‌పీఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో డిగ్రీ ప్రథమ సంవత్సర విద్యార్థినులకు సీనియర్ విద్యార్థులు స్వాగత కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ తిరుమలమ్మ, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ శ్రీలక్ష్మీ, తదితరులు పాల్గొన్నారు.

నాగుల విగ్రహ ప్రతిష్ట

అమరాపురం: మండలంలోని హలుకూరులో బుధవారం నాగుల విగ్రహాలను ఘనంగా ప్రతిష్ఠించారు. ఈ సందర్భంగా అర్చకులు వివిధ రకాల పూజలు చేశారు. మండల వైఎస్సార్‌సీపీ నాయకులు కాంతరాజు, సర్పంచ్ వాగేష్, నాగన్న, రామమూర్తి, మడకశిర అశ్వర్థనారాయణ తదితరులు పాల్గొని పూజలు నిర్వహించారు. వచ్చిన భక్తులకు ప్రసాద వినియోగం చేశారు.

చట్టాలపై అవగాహన అవసరం



పోస్టర్లు ఆవిష్కరిస్తున్న దృశ్యం

పెనుకొండ: విద్యార్థి దశ నుంచే చట్టాలపై అవగాహన పెంచుకోవాలని రాష్ట్ర వినియోగదారుల సంఘాల సమాఖ్య ప్రధాన కార్యదర్శి సురేష్‌కుమార్ పేర్కొన్నారు. పట్టణంలోని ప్రగతి గ్లోబల్ జెన్ స్కూల్‌లో కరస్పాండెంట్ శ్రీనివాసులు నేతృత్వంలో జాతీయ వినియోగదారుల దినోత్సవాన్ని నిర్వహించారు. సురేష్ మాట్లాడుతూ రాష్ట్ర కమిషనర్ ఆదేశాల మేరకు అన్ని ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలల్లో జాతీయ వినియోగదారుల దినోత్సవం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. అనంతరం విద్యార్థులతో కలసి పోస్టర్‌లు ఆవిష్కరించారు.

నేడు నూతన కమిటీ ప్రమాణ స్వీకారం

హిందూపురం అర్బన్: పట్టణంలో వ్యవసాయ మార్కెట్ యార్డు నూతన చైర్మన్, వైస్ చైర్మన్, సభ్యులు గురువారం ప్రమాణ స్వీకారం చేయనున్నట్లు మార్కెట్‌యార్డు అధికారులు తెలిపారు. గౌరవాధ్యక్షుడిగా నందమూరి బాలకృష్ణ, చైర్మన్‌గా ఫిర్‌దౌస్ భాను, వైస్ చైర్మన్‌గా ఆర్. మహీందర్‌రెడ్డితో పాటు సభ్యులు కూడా ప్రమాణ స్వీకారం చేయనున్నారు. వీరు ఏడాది ఏడాది పాటు కొనసాగుతారు.

నకిలీ సిగరెట్ల దందాపై విచారణ

సాక్షి ఎఫెక్ట్..

హిందూపురం అర్బన్: 'పొగరాయుళ్లకు నకిలీ సెగ ' అన్న శీర్షికన ఈ నెల 21న 'సాక్షి'లో ప్రత్యేక కథనం ప్రచురితమైన సంగతి తెలిసిందే. ఈ కథనానికి విజిలెన్స్ అధికారులు స్పందించారు. ఇందులో భాగంగానే బుధవారం హిందూపురం పట్టణ పరిసరాల్లో ఉన్న వివిధ షాపులను పరిశీలించి నకిలీ సిగరెట్ల విక్రయాలపై దర్యాప్తు చేశారు. బెంగళూరు నుంచి ఏపీ ప్రాంతాలకు ఎలా సిగరెట్లను తెస్తున్నారు? మధ్యవర్తులు ఎవరు? తదితర అంశాలను లోతుగా విచారించినట్లు సమాచారం.

వాడీవేడిగా కౌన్సిల్ మీట్



కౌన్సిల్ మీట్ జరుగుతున్న దృశ్యం

హిందూపురం టౌన్: పట్టణంలో పారిశుధ్యం అస్తవ్యస్తంగా మారినప్పటికీ పారిశుధ్య విభాగంలో అధికారులు, సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తున్నారంటూ కౌన్సిలర్లు మండిపడ్డారు. బుధవారం మున్సిపల్ చైర్‌పర్సన్ ఇంద్రజ అధ్యక్షతన మున్సిపల్ కౌన్సిల్ హాలులో కౌన్సిల్ సాధారణ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అజెండా అంశాలతో పాటు పట్టణ పారిశుధ్యం, ప్రజా ఆరోగ్యం, టౌన్ ప్లానింగ్‌లో అవినీతి, న్యూ షాపింగ్ కాంప్లెక్స్, వెజిటబుల్ మార్కెట్‌పై కౌన్సిల్‌లో వాడీవేడిగా చర్చ సాగింది. పురపాలక సంఘ పరిధిలో పారిశుధ్య సమస్య ఏర్పడిందని, చెత్త తరలింపు సరిగా జరగడం లేదని, దీంతో దోమలు వ్యాప్తించి ప్రజలు రోగాల బారిన పడుతున్నారని అన్నారు. మున్సిపల్ కమిషనర్ ప్రమోద్‌కుమార్ మాట్లాడుతూ పట్టణంలో ట్రాక్టర్ల ద్వారా చెత్తను కంపోస్ట్ యార్డుకు తరలింపు జరుగుతోందని, 8 ట్రాక్టర్లు ఉండగా, మరో 4 అదనంగా అద్దెకు తీసుకుని చెత్త తరలింపు చేస్తున్నామన్నారు. అలాగే దోమల నివారణకు ఫాగింగ్ చేస్తున్నామని అన్నారు. మున్సిపల్ వైస్ చైర్మన్ బలరామిరెడ్డి మాట్లాడుతూ ఇంజనీరింగ్ విభాగంలో సిబ్బంది తక్కువ ఉన్నప్పటికీ డిప్యూటేషన్‌పై ఏళ్లు ఉన్నారని, వారిని రద్దు చేయించి ఇక్కడే విధులు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. అలాగే మున్సిపాలిటీలో టౌన్ ప్లానింగ్, రెవెన్యూ విభాగాల్లో అవినీతిపై కౌన్సిలర్లు ధ్వజమెత్తారు. పట్టణంలో షెడ్ల నిర్మాణాలు జరుగుతున్నప్పటికీ కనీస చర్యలు లేవని ప్రశ్నించారు. టీపీఓ డిప్యూటేషన్‌ను రద్దు చేయాలని అన్నారు. అలాగే రెవెన్యూ విభాగంలో టైటిల్ ట్రాన్స్‌ఫర్‌లో అవినీతి జరిగిందని దీనిపై చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంతో పాటు పోలీస్ స్టేషన్‌లోనూ ఫిర్యాదు చేశామని కమిషనర్ బదులిచ్చారు. అనంతరం అజెండాలోని నాలుగు అంశాలను కౌన్సిల్ ఆమోదం తెలిపింది.

స్కూల్ కాంప్లెక్స్‌లను బలోపేతం చేయాలి



ఉపాధ్యాయులకు సూచనలిస్తున్న ఏఎంఓ అబ్దుల్ మాలిక్

హిందూపురం టౌన్: స్కూల్ కాంప్లెక్స్‌లను బలోపేతం చేసే దిశగా కృషి చేయాలని జిల్లా అసిస్టెంట్ మానిటరింగ్ ఆఫీసర్ అబ్దుల్ మాలిక్ ఉపాధ్యాయులను సూచించారు. బుధవారం స్థానిక ఆజీజియా ఉర్దూ కాంప్లెక్స్‌ను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన పద్ధతులను అనుసరించి బోధించాలన్నారు. ఎంఈఓ గంగప్ప, స్కూల్ కాంప్లెక్స్ హెచ్‌ఎం రంగనాయకులు, ఉపాధ్యాయులు ఉన్నారు.

అమరాపురం: ఉపాధ్యాయుల్లో అభ్యసన సామర్థ్యాలు పెంపొందించడానికే కాంప్లెక్స్ సమావేశాలు నిర్వహిస్తున్నట్లు పెనుగొండ డీవైఈఓ రంగస్వామి పేర్కొన్నారు. బుధవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ప్రాథమిక పాఠశాలలో బోధన చేసే ఉపాధ్యాయులకు అభ్యసనలో మెలకువలపై నిర్వహిస్తున్న సమావేశాన్ని ఆయన సందర్శించారు. అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు.

సీనియర్ జర్నలిస్టు మృతి



రవూఫ్ (ఫైల్)

పెనుకొండ: పట్టణానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ సహకార శక్తి మాసపత్రిక ఎడిటర్ రవూఫ్ బుధవారం అర్ధరాత్రి గుండె పోటుతో మరణించారు. ఆయన మృతి పట్ల స్థానిక విలేకరులతో పాటు ఉమ్మడి అనంతపురం జిల్లాకు చెందిన పలువురు విలేకరులు, అధికారులు, ప్రజాప్రతినిధులు సంతాపం తెలిపారు.

జగన్‌ను మళ్లీ సీఎం చేసుకోవడమే లక్ష్యం

- రాష్ట్ర ఆగ్రోస్ చైర్మన్ నవీన్ నిశ్చల్

హిందూపురం టౌన్: వైఎస్సార్‌సీపీ కోసం కష్టపడి పనిచేసి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రి చేసుకోవాలని రాష్ట్ర ఆగ్రోస్ చైర్మన్ నవీన్ నిశ్చల్ సూచించారు. బుధవారం పట్టణంలోని నవీన్‌నిశ్చల్ కార్యాలయంలో ఆయన సమక్షంలో మున్సిపాలిటీలోని 22 వార్డు నింకంపల్లికి చెందిన 50 మందికి పైగా యువకులు వైఎస్సార్‌సీపీలో చేరారు. వారికి ఆయన కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా నవీన్‌నిశ్చల్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిని చేసుకోవడమే మనందరి లక్ష్యమన్నారు. పార్టీలో చేరిన వారిలో ఇమ్రాన్, ఫైజల్, షబ్బీర్, ఫైజల్ ఖాన్, షహీద్ ఖాన్, అఫ్జల్, మన్సూర్ తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు షేక్ ఆజాం, జబీ, హుస్సేన్, గిరి, వసీమ్ తదితరులు పాల్గొన్నారు.



రాష్ట్ర ఆగ్రోస్ చైర్మన్ నవీన్‌నిశ్చల్ సమక్షంలో పార్టీలో చేరుతున్న నింకంపల్లి యువకులు

నేడు వై ఏపీ నీడ్స్ జగన్

గోరంట్ల: మండలంలోని గౌనివారిపల్లిలో బుధవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ లక్ష్మీనరసప్ప పేర్కొన్నారు. ఎమ్మెల్యే మాలగుండ్ల శంకరనారాయణ ఆధ్వర్యంలో ఉదయం 10 గంటలకు కార్యక్రమం ప్రారంభమవుతుందన్నారు.

అప్రమత్తంగా ఉండాలి

పరిగి: జిల్లాలో చెడ్డీ గ్యాంగ్ సంచరిస్తున్న నేపథ్యంలో పరిగి మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్‌ఐ నరేంద్ర ఒక ప్రకటనలో కోరారు. అనుమానంగా గ్రామాల్లో ఎవరైనా సంచరిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు.

ఫ్లోరోసిస్‌పై అవగాహన

సోమందేపల్లి: మండల పరిధిలోని పాపిరెడ్డిపల్లి వద్ద ఉన్న కస్తూర్బా పాఠశాలలో విద్యార్థులకు ఫ్లోరోసిస్‌పై జిల్లా ఫ్లోరోసిస్ అధికారి ఆంజనేయులు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఫ్లోరోసిస్ నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్ వైజర్ వెంకటసుబ్బమ్మ, రవీంద్ర, ఏఎన్‌ఎంలు పాల్గొన్నారు.

పక్కాగా పంటల నమోదు



రికార్డులు పరిశీలిస్తున్న చైర్మన్ రమణారెడ్డి

రొద్దం: మండల పరిధిలోని తురకలాపట్నం రైతు భరోసా కేంద్రాన్ని బుధవారం జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ అవుటాల రమణారెడ్డి తనిఖీ చేశారు. పలు రికార్డులు, రైతుల వివరాలను వీఏఏ నవీన్‌తో అడిగి తెలుసుకున్నారు. మండలంలో పంట నమోదు పక్కాగా ఉండాలని సూచించారు.

నేడు కౌన్సిల్ అత్యవసర సమావేశం

పెనుకొండ: పట్టణంలోని నగర పంచాయతీ కార్యాలయంలో గురువారం ఉదయం 11 గంటలకు నగర పంచాయతీ పాలకవర్గం అత్యవసర సమావేశం నిర్వహిస్తున్నట్లు కమిషనర్ వంశీకృష్ణభార్గవ్ తెలిపారు.

మృతుడి ఆచూకీ లభ్యం

పెనుకొండ రూరల్: పట్టణ సమీపంలోని రైల్వేగేట్ వద్ద గుర్తు తెలియని వ్యక్తి మంగళవారం రైలు కింద పడి మృతి చెందిన విషయం విధితమే. మృతుడు కర్ణాటక రాష్ట్రంలోని చిక్కబళ్లాపూర్ జిల్లా గుడిబండ తాలూకా సోమనేహళ్లికి చెందిన అశ్వర్థప్ప (55)గా గుర్తించినట్లు రైల్వే పోలీసులు తెలిపారు. అతను కొంత కాలంగా చర్మ సంబంధ వ్యాధితో బాధపడుతున్నాడన్నారు. చికిత్స నిమిత్తం పుట్టపర్తి ఆస్పత్రికి వెళ్తూ జీవితంపై విరక్తిచెంది రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నాడన్నారు.

సమయపాలన పాటించాలి

రొద్దం: అంగన్‌వాడీ కార్యకర్తలు సమయపాలన పాటించాలని , నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవని ఐసీడీఎస్ సీడీపీఓ శాంతలక్ష్మి తెలిపారు. బుధవారం మండల కేంద్రంలో సెక్టార్ సమావేశం నిర్వహించారు. అనంతరం పాత ఎస్సీకాలనీ సెంటర్‌ను సీడీపీఓ తనిఖీ చేశారు.

పథకాలు అందరికీ అందాలి



సంకల్ప యాత్రను ప్రారంభిస్తున్న దృశ్యం

పావగడ: కేంద్ర ప్రభుత్వ పథకాలు దేశ వ్యాప్తంగా ప్రజలందరికీ అందాలనే ఆకాంక్షతో భారత సంపర్క యాత్రను ప్రారంభిస్తున్నామని నాబార్డ్ డీడీ కీర్త ప్రభ తెలిపారు. స్థానిక శనిమహాత్మ సర్కిల్‌లో బుధవారం సంకల్ప యాత్ర రథాన్ని ఆమె ప్రారంభించారు. కార్యక్రమంలో ఎస్‌బీఐ మేనేజర్ చంద్రశేఖర్, కర్ణాటక బ్యాంక్ మేనేజర్ మహదేవయ్య పాల్గొన్నారు.